

ఆరు గ్యారెంటీల అబద్ధాల పునాదులపై కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. ప్రజలను మాయచేసి మభ్యపెట్టిందని.. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేయకుంటే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు. చొప్పదండి నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ విద్యార్థి యువజన చైతన్య సదస్సు రామడుగు మండలం దేశరాజ్ పల్లి శివారులోని వసుధ గార్డెన్ లో నిర్వహించారు.

3



ఉపాధిహామీ పని ప్రదేశాల్లో కూలీలకు కనీస సౌకర్యాలు, మౌలిక వసతులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో డీఆర్డీఓ శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. 7 గంటల నుండి 11 గంటల వరకు పనులు కొనసాగించాలన్నారు.


TELANGANA CAPITAL సంపుటి 01 | సంచిక 01

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత


TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

కాంప్లిమెంటరీ కాపీ | కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల | మంగళవారం 09 ఏప్రిల్ 2024 | పేజీలు 6


BHARAT RASHTRA SAMITHI

# గులాబీలో.. గుబులు




## ప్రచారాన్ని పట్టించుకోని సెకండ్ కేడర్

### క్షేత్రస్థాయిలో కనిపించని నాయకులు

అన్నీ తామై ముందుకు సాగుతున్న మెయిన్ లీడర్స్

సమావేశాలకూ స్పందన నామమాత్రమే..

మరోవైపు వేధిస్తున్న గ్రూపుల తగాదాలు

(తెలంగాణ క్యాపిటల్ ప్రతినిధి, కరీంనగర్)

పదేళ్ల పాటు తిరుగులేకుండా రాష్ట్రాన్ని ఏలిన బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కష్టాలను ఎదుర్కొంటోంది. రాష్ట్రంలో అధికారం కోల్పోవడం.. ఆ పార్టీకి సంబంధించి రోజుకో పరిణామాలు వెలుగుచూస్తుండడంతో కింది స్థాయి లీడర్లంతా నిరుత్సాహంతో ఉన్నారు. అందుకే.. వారంతా పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ఎక్కడా కనిపించడం లేదు. పార్లమెంట్ ఎన్నికలకు నోటిఫికేషన్ సమయం దగ్గరపడుతున్నా.. ప్రచారంలో ప్రధాన నాయకులు మాత్రమే కనిపిస్తున్నారు. ఒకప్పుడు ఆ పార్టీకి సెకండ్ లీడర్లే బలం కాగా.. ఇప్పుడు వారంతా మొఖం చాటేయడంతో మెయిన్ కేడర్ తలలు పట్టుకుంటోంది. వారందరినీ ఏకతాటిపైకి ఎలా తెచ్చేది అని ఆలోచనలో పడిపోయారు. మరోవైపు.. రాష్ట్రంలో పార్టీకి దుర్భర పరిస్థితులు ఎదురుకావడంతో చాలా మంది పార్టీ నుంచి జంప్ అయ్యేందుకు ఆసక్తి చూపుతున్నట్లుగానూ తెలుస్తోంది. అందుకే.. వారంతా ఈ ఎన్నికలను పెద్దగా పట్టించుకోవడం లేదని సమాచారం.

2

### జంప్ అయ్యేందుకు లీడర్లు రెడీ

ఓ వైపు బీఆర్ఎస్ పార్టీ కష్టాల్లో కూరుకుపోవడంతో లోకల్ లీడర్లు పార్టీ మారేందుకు సిద్ధపడినట్లు సమాచారం. ఇప్పటికే గులాబీ పార్టీపై ప్రజల్లో పెద్దగా ఆసక్తి లేకపోవడంతో ఆ పార్టీ తరఫున వెళ్లి ప్రజలను ఎలా ఓటు అడిగేదని సందిగ్ధంలో పడినట్లు తెలిసింది. బీఆర్ఎస్‌కు ఓటు వేయమని ప్రజలను అడిగితే వారు ఎలా రియాక్ట్ అవుతారనే భయం సైతం వారిని వెంటాడుతోంది.

## చేనేత కార్మికులతో బీజేపీ, బీఆర్ఎస్ ఆటలు

### రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

సిరిసిల్ల కేంద్రంగా చేనేత కార్మికులతో బీఆర్ఎస్, బీజేపీలు రాజకీయ ఆటలాడుతున్నాయని.. నేతన్నల పేరు మీద ఈ రెండు పార్టీలు శవ రాజకీయాలు చేస్తున్నాయని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. సోమవారం ఆయన సిరిసిల్ల డీసీసీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కెకె మహేందర్ రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. ముందుగా ప్రజలందరికీ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.



3



అవినీతిని
ఏరి పారేసే
అక్షరాల కవాతు
అన్యాయాన్ని
వెలికి తీసే..
నిజాల శోధన..
వెలివేతలను
పెకిలించే ధీరత్వం..
నిజాలను
నిర్భయంగా చెప్పే
ముక్కుసూటి తనం..
జర్నలిజానికి
సరికొత్త నిర్వచనం
తెలంగాణ క్యాపిటల్..

తెలుగు పత్రికా రంగంలో సంచలనాలను సృష్టించేందుకు నేటి నుంచి కొత్తగా వస్తున్న మా పత్రికను పాఠకులు ఆదరించి, అభిమానిస్తారని మనసారా కాంక్షిస్తూ.. అందరికీ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు.

\- ఎడిటర్

## ఉగాది శుభాకాంక్షలు

GENERAL NEWS

# గులాబీలో గుబులు

**ప్రచారాన్ని పట్టించుకోని సెకండ్ కేడర్**

**క్షేత్రస్థాయిలో కనిపించని నాయకులు**

**అన్నీ తామై ముందుకు సాగుతున్న మెయిన్ లీడర్స్**

**సమావేశాలకూ స్పందన నామమాత్రమే..**

**మరోవైపు వేధిస్తున్న గ్రూపుల తగాదాలు**

**(తెలంగాణ క్యాపిటల్ ప్రతినిధి, కరీంనగర్)**

పదేళ్ల పాటు తిరుగులేకుండా రాష్ట్రాన్ని ఏలిన బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కష్టాలను ఎదుర్కొంటోంది. రాష్ట్రంలో అధికారం కోల్పోవడం.. ఆ పార్టీకి సంబంధించి రోజుకో పరిణామాలు వెలుగుచూస్తుండడంతో కింది స్థాయి లీడర్లంతా నిరుత్సాహంతో ఉన్నారు. అందుకే.. వారంతా పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ఎక్కడా కనిపించడం లేదు. పార్లమెంట్ ఎన్నికలకు నోటిఫికేషన్ సమయం దగ్గరపడుతున్నా.. ప్రచారంలో ప్రధాన నాయకులు మాత్రమే కనిపిస్తున్నారు. ఒకప్పుడు ఆ పార్టీకి సెకండ్ లీడర్లే బలం కాగా.. ఇప్పుడు వారంతా మొఖం చాటేయడంతో మెయిన్ కేడర్ తలలు పట్టుకుంటోంది. వారందరినీ ఏకతాటిపైకి ఎలా తెచ్చేది అని ఆలోచనలో పడిపోయారు. మరోవైపు.. రాష్ట్రంలో పార్టీకి దుర్భర పరిస్థితులు ఎదురుకావడంతో చాలా మంది పార్టీ నుంచి జంప్ అయ్యేందుకు ఆసక్తి చూపుతున్నట్లుగానూ తెలుస్తోంది. అందుకే.. వారంతా ఈ ఎన్నికలను పెద్దగా పట్టించుకోవడం లేదని సమాచారం.

## సమావేశాలు, కార్నర్ మీటింగుల్లోనూ వారే..

ప్రస్తుతం ఎంపీ ఎన్నికల ప్రచారాలు వాడివేడిగా సాగుతున్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రచారంలో దూసుకెళ్తున్నాయి. అయితే.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశాలు, కార్నర్ మీటింగులు అంటూ నిర్వహిస్తూ వస్తోంది. వాటికి సెకండ్ కేడర్ నుంచి పెద్దగా స్పందన రావడం లేదు. పార్టీ కార్యక్రమాలకు, ప్రచారానికి వారంతా దూరంగా ఉన్నట్లే కనిపిస్తోంది. అటు మార్నింగ్ వాక్‌లు సైతం నిర్వహిస్తున్నా ప్రధాన నేతలే హాజరవుతున్నారు. ప్రధానంగా కరీంనగర్ టౌన్లో ఇటీవల నిర్వహించిన మార్నింగ్ వాక్‌లో ఎమ్మెల్యే, మేయర్, కార్పొరేటర్లు తప్పితే పెద్దగా చెప్పుకోదగ్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొనలేదు. అటు గ్రామాల్లోనూ ప్రచారానికి వెళ్లినా.. ఎండిపోయిన పంటలను పరిశీలించేందుకు వెళ్లినా వారి నుంచి స్పందన నామమాత్రమే. సెకండ్ కేడర్ వెంట రాకపోతుండడంతో గెలుపు ఎలా సాధ్యపడుతుందని ఇప్పుడు ఎంపీ అభ్యర్థులకు టెన్షన్ పట్టుకున్నట్లు తెలిసింది. వీటన్నింటికి తోడు పార్టీలో గ్రూపు తగాదాలు సైతం ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. కరీంనగర్ నగరంలోని ప్రధాన నేతల మధ్యే సయోధ్య లేదనే బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి.

## ప్రజల్లో వ్యతిరేకత కారణం

రాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కార్ పదేళ్ల అధికారం కొనసాగించింది. ఇటవల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో.. ఒక్కో అవినీతి, అక్రమాలకు వెలుగులోకి తెస్తోంది. దాంతో ఇప్పటికే ఆ పార్టీ నుంచి చాలా మంది వరకు కీలక నేతలు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు. అటు.. కాళేశ్వరం కానీ, కవిత కేసు కానీ, ఫోన్ ట్యాపింగ్ కానీ.. తదితర ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. దీంతో బీఆర్ఎస్ పార్టీపై ప్రజల్లో పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీని తిరస్కరించగా.. పార్లమెంట్ ఎన్నికల్లో వారి సపోర్టు ఏ మేరకు ఉంటుందో తెలియకుండా ఉంది. అలాగే.. స్థానికంగానూ ముఖ్యనేతలపై చాలా వరకు ఆరోపణలు వచ్చాయి. కొంత మంది జైలు పాలు అయ్యారు కూడా. దాంతో బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో మైలేజ్ పోయిందనే టాక్ సైతం నడుస్తోంది.

## జంప్ అయ్యేందుకు లీడర్లు రెడీ

ఓ వైపు బీఆర్ఎస్ పార్టీ కష్టాల్లో కూరుకుపోవడంతో లోకల్ లీడర్లు పార్టీ మారేందుకు సిద్ధపడినట్లు సమాచారం. ఇప్పటికే గులాబీ పార్టీపై ప్రజల్లో పెద్దగా ఆసక్తి లేకపోవడంతో ఆ పార్టీ తరఫున వెళ్లి ప్రజలను ఎలా ఓటు అడిగేదని సందిగ్ధంలో పడినట్లు తెలిసింది. బీఆర్ఎస్‌కు ఓటు వేయమని ప్రజలను అడిగితే వారు ఎలా రియాక్ట్ అవుతారనే భయం సైతం వారిని వెంటాడుతోంది. ఆ పార్టీతో వెళ్తే మరింత అభాసుపాలవుతామని ఆలోచనకు వచ్చినట్లు సమాచారం. అందుకే.. ఆ పార్టీలో కొనసాగొద్దని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. పార్లమెంట్ ఎన్నికల లోపే అయితే కాంగ్రెస్ లేదంటే బీజేపీలోకి చేరేందుకు చర్చలు నడిపిస్తున్నట్లు సమాచారం.

# ఓటు హక్కు అవగాహనపై కల్పిస్తూ సైకిల్ యాత్ర

**తెలంగాణ క్యాపిటల్ టౌన్, కరీంనగర్:** జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్ అవగాహన కల్పిస్తూ సైకిల్ యాత్ర చేస్తున్న కోహెడ మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన సామజిక కార్యకర్త, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సేవా సమితి అధ్యక్షుడు పిడిశెట్టి రాజు సోమవారం జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ యాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిష్పక్షపాతంగా, స్వచ్ఛందంగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా జిల్లాలో ఉన్న ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. 18 సంవత్సరాలు నిండిన వారు కొత్తగా ఓటు హక్కు పొందిన ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని సత్తాచాటాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు కీలకమని దాన్ని సద్వినియోగం చేసుకుంటే ఉజ్వల భవిష్యత్తు




ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా పోలింగ్ రోజు ఎక్కడికి వెళ్లకుండా ఓటు హక్కును వినియోగించు కోవాలని అన్నారు. గత పది ఏళ్ళు గా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నా రాజునీ అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ప్రత్యేకంగా అభినందించారు.

# యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఫహాద్



**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు పడాల రాహుల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఫహాద్ మాట్లాడుతూ జిల్లాలో యూత్ కాంగ్రెస్ ను బలోపితం చేసేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ కార్గే సోనియా గాంధీ రాహుల్ గాంధీ యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ కృష్ణ అల్లువారి ప్రెసిడెంట్ బి.వి శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సురభి రాష్ట్ర అద్దకుడు శివసేనారెడ్డి, కార్యదర్శి రమేష్ బాబు ఇంచార్జ్ ఖలీద్ అహ్మదుల నాయకత్వంలో యూత్ కాంగ్రెస్ ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో అందజేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పురరుమల్ల శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పడాల రాహుల్ కు కృతజ్ఞతలు తెలిపారు.




# కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ సమస్యలు తీర్చాలి

**బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి**

**తెలంగాణ క్యాపిటల్ టౌన్, కరీంనగర్:** కరీంనగర్ నగరపాలక సంస్థలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్స్‌కు పీఆర్సీ ఏరియర్స్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం వారు ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. ఒక్కొక్కరికి 15వేల రూపాయలకు పైగా రావాల్సి ఉన్నా.. రెండేళ్లుగా ఆపుతున్నారని అన్నారు. శానిటిషన్‌లో పనిచేస్తున్న మహిళా కార్మికులకు చీపిర్లు ఇవ్వకుండా ఇబ్బందుల గురిచేస్తున్నారని పేర్కొన్నారు. శానిటేషన్ వ్యవస్థలో చెత్తను తరలించే ట్రాక్టర్లు స్వచ్ఛ ఆటోలకు టైర్లు వేయకుండా, వాటికి ఆయిల్ చేంజ్ చేయకుండా, ఆటోలకు బాడీ వెల్డింగ్ వర్క్ చేయకుండా, కార్మికులకు సబ్బులు, చెప్పులు, నూనెలు, బట్టలు ఇవ్వడం లేదన్నారు. ఏరియర్స్, ఇతర బెనిఫిట్స్ ఇచ్చే వరకు ఈ నెల 10 నుండి పనిబంద్ చేయనున్నట్లు వెల్లడించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షుడు గడ్డం సంపత్, నాయకులు గాలి శ్రీనివాస్, బొల్లి రాజేష్, పార్నంది ఎల్లయ్య, మేకల రాములు, గడ్డం రాములు, జిల్లెల అనిల్ కుమార్, దాంపల్లి రాయమల్లు, పురుషోత్తం శ్రీనివాస్, దాసరి రమేష్, తంగళ్ళపల్లి ధర్మేందర్, మునుపాటి రాజయ్య, గాజుల రాజేశ్వరి, కాడే చంద్రకళ, సునంద, మునుపాటి రాజేశ్వరి, బోయిని మల్లమ్మ, గడ్డం ఎల్లమ్మ, గాలి రాజేశ్వరి, సుంచులక్ష్మి, కుర్ర పోచమ్మ, నక్క శారద, జక్కనపల్లి రాకేష్, మైలారపు కమల, కాంపల్లి అంజమ్మ, ఎల్లమ్మ, పుష్ప, తేలుకొండ లింగమ్మ, దరిపల్లి బుచ్చయ్య, దరిపల్లి లక్ష్మి, కొంకటి మల్లమ్మ, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

POLITICAL NEWS



## పని ప్రదేశాల్లో సదుపాయాలు కల్పించాలి

**వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి సృజన్**

**తెలంగాణ క్యాపిటల్ టౌన్, కరీంనగర్:** ఉపాధిహామీ పని ప్రదేశాల్లో కూలీలకు కనీస సౌకర్యాలు, మౌలిక వసతులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యం లో డీఆర్డీఓ ఉప్పుల శ్రీధర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పని ప్రదేశాల్లో ఉపాధిహామీ కూలీలకు మంచినీరు, నీడ కల్పించడంతోపాటు, ఓఆర్ఎస్ ప్యాకెట్స్ పంపిణీ చేయాలని అన్నారు. అలాగే కూలీల పనుల సమయాన్ని 7 గంటల నుండి 11 గంటల వరకు కొనసాగించాలని, ఎక్కువ సమయం వరకు చేయించడం వల్ల ఎండ దెబ్బ కొట్టి కూలీలు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దూర ప్రాంతాలకు వెళ్లే కూలీలకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. ఉపాదిహామీ పనులు జరిగే ప్రదేశాపై క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ చేయాలని, కూలీల ఇబ్బందులు తెలుసుకోవాలని, విధులు సక్రమంగా నిర్వహించని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని గ్రామాల్లో12 గంటల వరకు పనులు చేపిస్తున్నారని, ఫొటో అప్‌లోడ్ చేసిన తర్వాత కూలీలు ఇంటికి వెళ్లే పరిస్థితి దాపురించిందన్నారు. కూలీలు శ్రమ దోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడు అశోక్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులతో బీజేపీ, బీఆర్ఎస్ ఆటలు

**నేతన్నల పేరిట శవ రాజకీయాలు చేస్తున్నారు**

**కార్మికులను మోసం చేసింది ఆ రెండు పార్టీలే..**

**నాలుగు నెలల్లోనే రూ.120 కోట్ల ఆర్డర్లు ఇచ్చాం..**

**బకాయిలన్నింటినీ చెల్లించాల్సిన బాధ్యత మాదే..**

**రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**(తెలంగాణ క్యాపిటల్, వేములవాడ)**



సిరిసిల్ల కేంద్రంగా చేనేత కార్మికులతో బీఆర్ఎస్, బీజేపీలు రాజకీయ ఆటలాడుతున్నాయని.. నేతన్నల పేరు మీద ఈ రెండు పార్టీలు శవ రాజకీయాలు చేస్తున్నాయని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. సోమవారం ఆయన సిరిసిల్ల డీసీసీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కెకె మహేందర్ రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. ముందుగా ప్రజలందరికీ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. పదేళ్లుగా ఆ రెండు ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయని.. తాము అధికారంలోకి వచ్చి 4 నెలలు మాత్రమే అయిందని పేర్కొన్నారు. వారు చేస్తున్న రాజకీయాన్ని నేతన్నలకు చెప్పడానికే ఇక్కడికి వచ్చామని పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం వస్త్ర పరిశ్రమపై 12 శాతం జీఎస్టీ వేసిందని.. జాతీయ చేనేత బోర్డును, జాతీయ టెక్స్ టైల్ బోర్డు, మహాత్మా గాంధీ గుణకర్ బీమా యోజన, నాబార్డు ఆరోగ్య బీమా రద్దు చేసిందని తెలిపారు. అసమర్థ ఎంపీ బండి సంజయ్ 10వ తేదీన దీక్ష చేస్తున్నాడని.. తమిళనాడుకి ఎస్ఐడీపీ కింద ఎన్ని నిధులు వచ్చాయి..? మన రాష్ట్రానికి ఎన్ని తెచ్చారు? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం చేనేత కార్మికులను నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. వరంగల్‌లో పవర్ లూమ్ కస్టర్లు ఏర్పాటు చేస్తామన్నారని, సిరిసిల్లకి పవర్ లూమ్ కస్టర్ అడిగినా ఇవ్వలేదని పేర్కొన్నారు. అప్పుడు కనీసం నోరెత్తని ఎంపీ.. ఏ ముఖం పెట్టుకొని దీక్ష చేస్తున్నారని ప్రశ్నించారు. ఐదేళ్లలో ఏం చేశారని అడిగారు. కేంద్రం నుండి ఒక్క రూపాయి అయినా సహాయం చేశారా అని పేర్కొన్నారు. రూ.550 కోట్ల బకాయిల పాపం ఎవరిదని నిలదీశారు. బతుకమ్మ చీరలకు సంబంధించినవే రూ.300 కోట్లు అని, ఆ బకాయిలు ఎందుకు చెల్లించలేదని అన్నారు. జీఓ నంబర్ 1 ద్వారా రాష్ట్రంలో అన్ని చేనేతల నుండి వస్త్రాల కొనుగోలు చేయడానికి జీఓ తీసుకొచ్చామని.. ఈ నాలుగు నెలల కాలంలో రూ.120 కోట్ల ఆర్డర్ సిరిసిల్లకు ఇచ్చామని స్పష్టం చేశారు. తామంతా కలిసి సిరిసిల్ల నేత కార్మికులకు కష్టం రాకుండా చూసుకుంటామని భరోసా ఇచ్చారు. కేటీఆర్ ఒక ఆర్థిక సంవత్సరంలో ఇచ్చిన ఆర్డర్లకు మించి ఇస్తామని తెలిపారు.

**నేతన్నల బకాయిలు చెల్లిస్తాం..**

సిరిసిల్ల నేతన్నల బకాయిలు అన్ని పేమెంట్ చేసే బాధ్యత తమదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రతీ రూపాయి పేమెంట్ చేస్తామని తెలిపారు. ఇప్పటికే సీఎం, డిప్యూటీ సీఎంతో చర్చించామన్నారు. వినోద్ ఇక్కడ చిప్ప చేతికిచ్చి అక్కడికి ఇండస్ట్రీ తీసుకుపోయారని అన్నారు. తాను పార్లమెంట్ సభ్యుడిగా ఏం చేశానో చెప్పేందుకు సిద్ధంగా ఉన్నానని.. వినోద్, సంజయ్ ఏం చేశారో చెప్పే దమ్ముందా అని సవాల్ విసిరారు. చేనేత మీద జీఎస్టీ వేసింది ఎవరని నిలదీశారు. దీక్ష చేసే ముందు ఆలోచించాలన్నారు. నేతన్నలు వారి ట్రాప్‌లో పడొద్దని కోరారు. ఆర్డర్స్ ఇస్తామని, పెట్టుబడికి డబ్బులు కూడా మేమే ఇస్తామని వెల్లడించారు. పవర్ సబ్సిడీ ఇష్యూ, యార్డు ఇష్యూ అన్నింటినీ చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. సాంకేతికంగా వృత్తిని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో 12 వేల అంత్యోదయ కార్డులు ఉంటే.. ఒక్క సిరిసిల్లలోనే 12 వేల కార్డులు ఉన్నాయని.. వాటిని తొలగించింది ఎవరని ప్రశ్నించారు.

# గ్యారెంటీలు అమలు చేయకుంటే గుణపాఠం తప్పదు

**వినోద్ కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి**

**నీళ్లు, నిధులు, నియామకాల కోసమే ఉద్యమం పుట్టింది**

**ఐదేళ్లలో బండి సంజయ్ కరీంనగర్‌కు గుడి.. బడి తేలేదు**

**ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్**

**(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్)**





ఆరు గ్యారెంటీల అబద్ధాల పునాదులపై కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. ప్రజలను మాయచేసి మభ్యపెట్టిందని.. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేయకుంటే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు. చొప్పదండి నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ విద్యార్థి యువజన చైతన్య సదస్సు రామడుగు మండలం దేశరాజ్ పల్లి శివారులోని వసుద గార్డెన్ లో నిర్వహించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే 2001లో తెలంగాణ ఉద్యమం పుట్టిందని, 14 ఏళ్ళు కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో గోదావరి, కృష్ణ నదులపై కాళేశ్వరం, పాలమూరు –రంగారెడ్డి ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మాణం చేసి కోటి ఎకరాలకు సాగునీళ్లు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నిధులు తేవడం జరిగిందని, పదేళ్ళలో 1.61 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగిందని, మరో 30 వేల ఉద్యోగాలకు గత ప్రభుత్వం పరీక్షలు కూడా నిర్వహించిందని తెలిపారు. సీమాంధ్ర పాలనలో తెలంగాణలో అనేక ప్రాంతాల్లో బొగ్గు ఉత్పత్తి అయితే విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు మాత్రం ఆంధ్ర ప్రాంతంలో నిర్మాణం చేయడం జరిగిందని... కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక 26000ల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్మాణం చేసి వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే కరెంటు కోతలు మొదలయ్యాయని అన్నారు. 2014లో బోయినపల్లి వినోద్ కుమార్ ఎంపీగా గెలిచిన తర్వాత కొత్తపల్లి నుంచి మనోహరాబాద్ వరకు రైల్వే లైన్, కరీంనగర్ చుట్టుపక్కల నాలుగు జాతీయ రహదారులు, వెయ్యి కోట్లతో కరీంనగర్ కు స్మార్ట్ సిటీ తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. ట్రిబుల్ ఐటీ మంజూరు చేయించి, 50 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయిస్తే ప్రస్తుత ఎంపీ బండి సంజయ్ పట్టించుకోక పోవడంతో బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు తరలించిందని అన్నారు. పార్లమెంట్ పరిధిలో సంజయ్ ఒక్క గుడి.. ఒక్క నవోదయ పాఠశాల తేలేదని పేర్కొన్నారు. సంజయ్‌కి యువకులు, విద్యార్థుల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉంటే కూడా కేంద్రం నుంచి నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఎందుకు తేలేదని ప్రశ్నించారు. తెలంగాణలో నలుగురు బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ ఇంకా 23 నవోదయ విద్యాలయాలు ఎందుకు తీసుకురాలేకపోయారని అన్నారు. కేంద్రంలో 400 సీట్లు వస్తున్నాయని ప్రధాని మోడీ అంటున్నారు.. అందులో బండి సంజయ్ లేకున్నా అయ్యేది ఏం లేదన్నారు. ఐదేళ్లలో ఐదు రూపాయలు కూడా తీసుకురాని సంజయ్ ఏ అర్హతతో ప్రజలను ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతు వినిపించాలంటే ప్రజలు కారు గుర్తుపై ఓటు వేసి వినోద్ కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్లు ఏనుగు రవీందర్ రెడ్డి, పొన్నం అనిల్, వీర్ల వేంకటేశ్వర రావు, మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, జడ్పీటీసి కృష్ణారెడ్డి, వివిధ మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.




# గాయత్రి విద్యానికేతన్‌లో ముందస్తు ఉగాది

**తెలంగాణ క్యాపిటల్, పెద్దపల్లి:** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో సోమవారం ముందస్తు ఉగాది వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యుగం ఆరంభమైన దినమునే మనం ఉగాదిగా జరుపుకుంటున్నామని అన్నారు. ఇది మన తెలుగు సంవత్సరాది అని, చైత్ర శుద్ధ పాడ్యమి నాడు వచ్చే ఈ ఉగాది పర్వదినానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఈ పండగ రోజున ప్రత్యేకంగా షడ్రుచుల సమ్మేళనంగా తయారు చేసే ఉగాది పచ్చడి మన జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తుంది. జీవితంలోని అన్ని భావనలను చెప్పే భావం ఇందులో ఇమిడి ఉంది. ఈ పచ్చడిలో కలిపిన ఒక్కొక్క పదార్థం ఒక్కో భావానికి, అనుభవానికి ప్రతీక అన్నారు. తెలుగుదనం ఉట్టిపడేలా ఉన్న చిన్నారుల సంప్రదాయ వేషధారణ చూపరులను ఆకట్టుకుంది. పండగ గొప్పదనాన్ని గూర్చి 8 వ తరగతి కి చెందిన ఉట్నూర్ చక్రిక, తాళ్ళపెల్లి దర్శ మరియు 9 వ తరగతి కి చెందిన బొజ్జ అక్షర లు తమదైన శైలిలో ఇచ్చిన ఉపన్యాసాలు అందరూ ఆసక్తిగా విన్నారు. విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాలు ఉగాది పండుగ విశిష్టతను తెలిపేలా ఉండి అందరినీ ఆకర్షించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వేద పండితులు కొండపాక శ్రీనివాసాచార్యులు ఉగాది పండగ విశిష్టత, ఉగాది పంచాంగ శ్రవణం గురించి అందరికీ వివరించగా విద్యార్థులంతా ఆసక్తిగా విన్నారు. అనంతరం కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి బాలలే భావి భారత పౌరులు కాబట్టి అంతరించిపోతున్న భారత దేశ పురాతన సంస్కృతీ సంప్రదాయాల పట్ల పిల్లలకు కూడా అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో, ఈ ఉగాది పండగ విశిష్టతను తెలిపేలా ఈ రోజు ముందస్తు ఉగాది సంబరాలను మా పాఠశాలలో నిర్వహించినట్లు తెలిపి, విద్యార్థినీ విద్యార్థులకు, పోషకులకు ఉగాది పచ్చడిని పంపిణీ చేసి అందరికీ క్రోధి నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, నవీన్, స్రవంతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, పేరెంట్స్ పాల్గొన్నారు.

# కూతురు బతికుండగానే తండ్రి వినూత్న నిరసన



**తెలంగాణ క్యాపిటల్, సిరిసిల్ల:** అల్లారుముద్దుగా పెంచుకున్న కూతురును ఉన్నత చదువులు చదివిస్తే.. చివరికి అమ్మానాన్నలను కాదని ప్రేమించిన యువకుడితో వెళ్లిపోయింది. బాగా చదువుకున్నోడు, రూ.లక్షల్లో జీతం వచ్చే అబ్బాయిని కూతరుకు కట్టబెట్టి ఆమె భవిష్యత్తుకు భరోసా కల్పించాలని అనుకున్న ఆ కన్నతండ్రికి కడుపుకోతే మిగిలింది. దాంతో ఆ తండ్రి వినూత్న నిరసనకు దిగాడు. సిరిసిల్ల పట్టణంలోని చిలువేరి మురళి కూతురు చిలువేరి అనూష బీ.టెక్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఈ క్రమంలోనే కాలేజీలో ఓ అబ్బాయితో పరిచయం ఏర్పడి అది కాస్త ప్రేమగా మారింది. ఏకంగా తల్లిదండ్రులకు ఎలాంటి సమాచారం లేకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోయి పెళ్లి చేసుకుంది. తమను కాదనుకుని వెళ్లిపోయిన కూతురును తలచుకుని తండ్రి మురళి బోరున విలపించాడు. కూతురు ఇష్టం లేని పెళ్లి చేసుకుందని.. ఇక నుంచి తన కూతురు చనిపోయిందని ఇంటి ఎదుటే ఫ్లెక్సీ ఏర్పాటు చేసి నిరసన తెలిపాడు. ఈ పరిణామంతో ఇంట్లోని కుటుంబ సభ్యులు, బంధువులు ఆ తండ్రి ఆవేదన చూసి బోరున విలపించారు.






తెలంగాణ క్యాపిటల్
TELANGANA CAPITAL
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
www.telanganacapitalnews.com

# పెరుగుతున్న ఉష్ణోగ్రతలు.. భరించలేని ఉక్కపోత

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** ఎండలు మండిపోతున్నాయి. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ప్రస్తుతం 43 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదవుతోంది. ముఖ్యంగా పారిశ్రామిక ప్రాంతం సింగరేణి అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయి. వడదెబ్బ బాధితులు పెరుగుతున్నారు. చిన్నారులు, వృద్ధులు తట్టుకోలేకపోతున్నారు. ఇప్పుడే వడగాలుల తీవ్రత పెరుగుతోంది. దీంతో జనం ఇబ్బంది పడుతున్నారు. అదేవిధంగా పెరిగిన ఎండల కారణంగా.. వ్యవసాయ పనులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. బయటకు రావాలంటే జనం భయపడుతున్నారు. ఉదయం 7 గంటల నుంచే.. భానుడు తన ప్రతాపం చూపుతున్నాడు. ముఖ్యంగా వడగాలులు తీవ్ర ఇబ్బంది పెడుతున్నాయి. పది నిమిషాలు బయటకు వస్తే.. అస్వస్థతకు గురవుతున్నారు.
























# పర్యాటకులను ఆకట్టుకునేలా
# పార్కును తీర్చిదిద్దాలి

**కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి**

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ టౌన్:** పర్యాటకులను ఆకట్టుకునేలా ఉజ్వల పార్కును తీర్చిదిద్దాలని కలెక్టర్ పమేలా సత్పతి పర్యాటక శాఖ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం సాయంత్రం కరీంనగర్ లోని ఉజ్వల పార్కును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కులో కలియ తిరిగారు. ఉజ్వల పార్కు నిర్వహణ తీరు.. సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆహ్లాదం కోసం వచ్చే పర్యాటకుల కోసం పార్కును అందంగా తీర్చిదిద్దాలని సిబ్బందికి సూచించారు. పార్కు నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, అన్ని రకాల మొక్కలు, గార్డెన్ సంరక్షణకు కృషి చేయాలని పేర్కొన్నారు. నిర్లక్ష్యం చేయవద్దని, సెలవు రోజుల్లో పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారని, ఈ మేరకు సిబ్బంది చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఆదరణ పెరిగేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు మొక్కలు, ఫౌంటేన్ల వద్ద పిచ్చి మొక్కలు తొలగించాలని సూచించారు. వాటర్ షూట్ ను పరిశీలించారు. పార్కులో ఉన్న జగన్నాథ ఆలయాన్ని జిల్లా కలెక్టర్ దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, పర్యాటక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

